జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట

మంగళవారం 5 ఆగస్టు 2025 పేజీలు : 10






## ప్రజా ఫిర్యాదులను వెంటనే
# పరిష్కరించాలి

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఫిర్యాదుదారులు రాగా అందులో 09 ల్యాండ్ ఇష్యూస్,02 ఫ్యామిలీ గొడవలకు సంబంధించినవి,02 డబ్బులకు సంబంధించినవి,01 ఫైనాన్స్ కు సంబంధించినవి రాగా అర్జీ దారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

# చేనేత కార్మికులకు సొసైటీలో సభ్యత్వం ఇవ్వాలి.



నారాయణపేట (గాంధీనగర్)

ఇండ్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి.

కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

చేనేత కార్మిక సంఘం (టి యు సి ఐ)అనుబంధం డిమాండ్

నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు దగ్గర గాంధీనగర్ చేనేత కార్మికులకు ఇండ్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి

సొసైటీలో కార్మికులకు సభ్యత్వం ఇవ్వాలి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా సి డి ఈ ప్రకాష్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది




## ఈ నెల 11 న 15 వ రౌండ్
## జాతీయ నులి పురుగుల
# నివారణ దినం

పిల్లలలో నులిపురుగుల నివారణ కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఈ నెల 11 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈ నెల 11 న జాతీయ నూచిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించి 1 నుండి 19 సంవత్సరాలు వయస్సు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని అన్నారు. ఈ నెల 18వ తేదీన మాఫ్ అప్ రౌండ్ నిర్వహిచాలని,

## వన మహోత్సవం కార్యక్రమం
# లక్ష్యాలు సాధించాలి




వన మహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటే లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ వన మహోత్సవం వివిధ అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా లక్ష్యం 58 లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించగా ఇప్పటి వరకు 63 శాతం మొక్కలు నాటి రాష్ట్రంలో 12 వ స్థానంలో ఉందని తెలిపారు.వివిధ శాఖల వారీగా మొక్కల లక్ష్యం, సాధించిన ప్రగతి కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా మహబూబ్ నగర్, జడ్చర్ల, భూత్పూర్ మున్సిపాలిటీలలో మొక్కలు నాటే లక్ష్యం లో ఆశించిన ప్రగతి లేదని తెలిపారు. మున్సిపాలిటీలలో మొక్కలు నాటే లక్ష్యం వేగంగా పూర్తి చేయాలని, కావలసిన మొక్కలు ఇండెంట్ ఇస్తే డి.అర్.డి.ఓ నుండి సరఫరా చేస్తారని తెలిపారు. పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలు నాటాలని, ఎం.పి.డి.ఓ లు, మండల ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు.

# ఈ నెల 11 న 15 వ రౌండ్ జాతీయ నులి పురుగుల నివారణ దినం

**నులిపురుగుల నివారణకోసం పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**




**మహబూబ్ నగర్ ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పిల్లలలో నులిపురుగుల నివారణ కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఈ నెల 11 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈ నెల 11 న జాతీయ నూలిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించి 1 నుండి 19 సంవత్సరాలు వయస్సు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని అన్నారు. ఈ నెల 18వ తేదీన మాఫ్ అప్ రౌండ్ నిర్వహిచాలని, ఈ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్ వాడి కేంద్రాలలో, అదే విధంగా బడి బయట పిల్లకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ వేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.కె. కృష్ణ మాట్లాడుతూ. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు 2,54,000 మంది ఉన్నారని, వారికి మాత్రలు పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేశామని వివరించారు. ఈ మాత్రను ఆహారం తీసుకున్న తర్వాతనే నమిలి మ్రింగించాలని, 1-2 సం. లలోపు పిల్లలకు 1/2 మాత్ర పొడి చేసి ఇవ్వాలని, 2 సం.లు పైబడిన వారికి ఒక మాత్ర నమిలి మ్రింగేటట్లు చూడాలని కోరారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒక నోడల్ టీచర్ ను నియమించాలని, మదరసాలు, అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో అందరికి మాత్రలు పంపిణీ చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిణి ని కోరారు. అన్ని అంగన్ వాడి కేంద్రాలలో ఒడి బయిట్ల పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్ర ఇచ్చే విధంగా చూడాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి ని కోరారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా పద్మజ మాట్లాడుతూ ఆహారం తీసుకున్న తర్వాత ఈ మాత్ర ఇవ్వాలని, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి ఇవ్వరాదని, ఈ నెల 11న మాత్రలు ఇవ్వని,తప్పిన వారికి ఈ నెల 18 న మాప్అప్ తేదిన ఇవ్వాలని సూచించారు. పాఠశాలల్లో ప్రార్ధనా సమయాలలో విద్యార్థినీ, విద్యార్థులకు చేతులు శుభ్రత గురించి వివరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.విద్య, డా. ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారిణి జరీనా బేగం, హెల్త్ ఎడ్యుకేటర్ రాజ గోపాల చారి, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సుభాష్ చంద్ర, చక్రపాణి, రమేష్, సీతారాం గౌడ్, అవినాష్, రాధ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని శివునికి జలాభిషేకం,చిన్నమరూర్ గ్రామం లో





**చిన్నంబావి మండలం, ఆగస్టు 4 ప్రజా జ్యోతి** చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారు గ్రామంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శివునికి జలాభిషేకం చేశారు. శ్రావణమాసం రెండవ సోమవారం కావడం తో శివునికి భక్తిశ్రద్ధలతో మొక్కలు తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పుష్కలంగా వర్షాలు కురిసి, పాడిపంటలతో అన్నదాత ఆనందంగా ఉండాలని, ఎలాంటి అంటు సోమవారం గ్రామంలో ఉన్న ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ. సీతరాముల ఆంజనేయ స్వామి ఆలయంలో గ్రామం నుండి ఎడ్లబండ్ల తో బయలుదేరి క ృషా?నది జలాల నీళ్లను తీసుకొచ్చి శివునికి జలాభిషేకం చేశారు. గ్రామ పెద్దలైన దేవాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కనుల పండుగ నిర్వహించారు. శివాలయంలో శివునికి జలాభిషేకం చేశారు. గ్రామంలో ఉన్న రైతులు అందరూ కలిసి ఎడ్లబండ్ల తో భజన భజంత్రిలతో కలిసి వెళ్లి క ృషా?నది జలాలకు పూజలు చేసి మొక్కుకున్నారు. ఈ ఆనవైతి గత కొన్ని సంవత్సరాలుగా చిన్నమరూర్ గ్రామంలో కొనసాగుతుంది. ప్రతి ఏటా గ్రామ శివాలయంలో దేవుళ్లకు అభిషేకం చేయడం ఆనవైతి కొనసాగుతుంది అని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, ఆరే ఈశ్వరావు, దాడి క ృషా?రెడ్డి, బోయ మద్దిలేటి, దాడి శివరాం రెడ్డి, గూడెపు కార్తీకు, మేడిపల్లి రవీందర్ రెడ్డి, శ్రీశైలం, హుస్సేన్ పీర్ పింజరి, దాడి శంకర్ రెడ్డి, మద్దూరి శంకర్, మాల క ృషా?య్య, గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే.. బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జగిత్యాల :** జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 19 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసిన డాక్టర్ రాధిక

**ఆరోగ్య శుభ్రత విషయంలో తగు జాగ్రత్త కలిగి ఉండాలని విద్యార్థులకు హెచ్చరించిన డాక్టర్ రాధిక**
**శుభ్రత లేకపోతే అనేకమైన రోగాలు వస్తాయి**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 04:** హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసిన అనంతరం ఆరోగ్యం విషయంలో తగు చర్యలు తీసుకోవాలని డాక్టర్ రాధిక విద్యార్థులకు తెలపడం జరిగింది. ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య నుండి వైద్య సిబ్బందితో డాక్టర్ రాధిక సూపర్వైజర్ శేఖర్ పరిమళ ఏఎన్ఎం సుగుణ ఆశా వర్కర్ అందరూ కలిసి ఎర్రవల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి డబ్ల్యూ ఆర్ జెసి హాస్టలను సందర్శించడం జరిగింది. 532 మంది విద్యార్థులు బాయ్స్ ఉన్నారు అందుకుగాను 181 మంది విద్యార్థులకు ఆరోగ్య పరిక్షలు జరపడం జరిగింది.అందులో ముఖ్యంగా దగ్గు,జలుబు. కడుపునొప్పి,తలనొప్పి మరియు 8 మంది విద్యార్థులకు జ్వరం పరీక్షలు చేయడం జరిగింది వైద్య పరీక్షలు చేసిన అనంతరం విద్యార్థులకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రాధిక తెలపడం జరిగింది.వైద్య పరీక్షలు అయిపోయిన అనంతరం కిచెన్ రూమ్ ని పరిశీలించడం జరిగింది మరియు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్య విద్యను బోధించడం జరిగింది. దోమల వలన వచ్చే వ్యాధులు డెంగు, మలేరియా,చికెన్ గున్యా ఫైలేరియా వ్యాధులను ఎలా నివారించాలి అని వారికి ఆరోగ్య విద్యలు బోధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ రామాంజనేయులు, బాలమురళీకృష్ణ,స్టాఫ్ నర్సు పాల్గొన్నారు.

## అధికారిక పర్యటనలో మొదటి సారి రాష్ట్ర అధ్యక్షుని రాక

**- కార్యకర్తలు బలంగా ఉన్నా నిర్దేశం చేయలేని నాయకత్వం**
**- బిజెపిలో గ్రూపుల విభేదాలు వీడేనా**

**పెద్దపల్లి :** పెద్దపల్లిజిల్లాలో బిజెపికి కార్యకర్తలు, అభిమానులు మెండుగానే ఉన్నా వారికి సరైన దిశా నిర్దేశం చేసే నాయకులు లేకపోవడమే పెద్ద అవరోదంగా మారిందనేది బహిరంగ రహస్యం. ఇక్కడ రెండు గ్రూపులుగా మారిన నాయకత్వంతో ఆ పార్టీ కార్యకర్తలు అయోమయంలో పడి పోయారు. ప్రస్తుతం రాష్ట్ర బిజెపి పగ్గాలు చేపట్టిన రామచంద్ర రావు ద్వారా ఈ సమస్యకు ఫుల్ స్టాప్ పడుతుందనే భావన కార్యకర్తలు, క్రింద స్థాయి నాయకుల్లో ఆశలను చిగురింప చేస్తున్నాయి. గతంలో ఇద్దరు రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసినా ఎవరు కూడా ఇలా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదు. కాగా పెద్దపల్లి నియోజకవర్గం లో రెండు వర్గాలుగా రాజకీయాలు సాగుతున్నాయి. ఒకటి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, మరొక వర్గం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వున్న దుగ్యాల ప్రదీప్ కుమార్. అయితే గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ దుగ్యాలకు ఇవ్వగా ఆయనకు ఆ పార్టీ స్థానిక నాయకులు పూర్తి స్థాయిలో మద్దతుగా నిలువ లేకపోయిందనే ప్రచారం జోరుగా సాగింది. ఇక వీరిద్దరూ కూడా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉండరనే అపవాదు కూడా బిజెపిలో బలమైన వాదన చోటు చేసుకున్నది. గతంలో కూడా ఆదినాయకత్వం ఇక్కడ ప్రత్యేక దృష్టి సారించలేదు పైగా గ్రూపు రాజకీయం. దీంతో చాలా మంది పార్టీలోని ఓ వర్గం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు లోపాయి కారంగా మద్దతుగా నిలిచారనే ఆరోపణలు ఉన్నాయి.

# చేనేత కార్మికులకు సొసైటీలో సభ్యత్వం ఇవ్వాలి.





నారాయణపేట (గాంధీనగర్)

ఇండ్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి.

కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

చేనేత కార్మిక సంఘం (టి యు సి ఐ)అనుబంధం డిమాండ్

నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు దగ్గర గాంధీనగర్ చేనేత కార్మికులకు ఇండ్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని సొసైటీలో కార్మికులకు సభ్యత్వం ఇవ్వాలని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా సి డి ఈ ప్రకాష్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది

**నారాయణపేట నియోజకవర్గం ప్రజలకు 4 ఆగస్టు (ప్రజా జ్యోతి)** నారాయణపేట పట్టణంలో చేనేత సహకార సంఘం 1951సం"రంలో ఏర్పడింది. అందులో దాదాపు 4265 మంది కార్మికులు ఉన్నరు. గాంధీనగర్ కాలనీకి చెందిన చేనేత కార్మిక సొసైటీ తరపున వంద మందికి ఇండ్లు నిర్మించి ఇచ్చినారు, చేనేత పనిముట్లు ఇచ్చి కాలనీ నిర్మించారు. కార్మికుల దగ్గర నెలకు 5 రూపాయల చొప్పున ఒక్కొక్కరి దగ్గర దాదాపు 2475/- రూపాయలు వసూలు చేశారు. సొసైటీ,ప్రభుత్వం నిర్ణయించిన ధర మొత్తం గత 35 సంవత్సరాల కిందటనే సొసైటీకి ప్రభుత్వానికి లబ్ధిదారులు చెల్లించడం జరిగింది. అయినా నేటికి ప్రభుత్వం సొసైటీ ఇంటి యజమానులకు రిజిస్ట్రేషన్ చేయించకుండా ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వం , సొసైటీ ఇండ్ల పట్టాలను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు.చేనేత మీనా ఆధారపడి జీవిస్తున్న కార్మికులను పేర్లను సొసైటీ నుండి తొలగించడం అన్యాయమన్నారు. ఇప్పుడున్న సహకార సంఘంలో 72 సభ్యులు మాత్రమే ఉన్నారు నారాయణపేట పట్టణంలో వందలాది మంది కార్మికులు చేనేత వృత్తిని నమ్ముకొని మొగ్గలు నేస్తున్న కార్మికులకు జౌళి శాఖ అధికారి ఎ.డి వెంటనే సహకార సంఘం సభ్యత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో చేనేత కార్మికులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.అనేక సందర్భాల్లో జిల్లా అధికారులను, ప్రజా ప్రతినిధులను కలిసి విన్నవించిన ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా మా గాంధీనగర్ వాసుల గోడును ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు చేనేత సొసైటీ పాలకవర్గం అర్థం చేసుకొని మా ఇండ్లు మాకు, మా స్థలాలు మాకు రిజిస్టర్ చేసి ఇవ్వాలని కోరుతున్నారు. లేనిపక్షంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్, చేనేత కార్మిక సంఘం టి యు సి ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ,టి యు సి ఐ జిల్లా కార్యదర్శి బోయిన్పల్లి రాము, చేనేత కార్మిక సంఘం టి యు సి ఐ జిల్లా నాయకులు కెంచ నారాయణ,ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, జిల్లా సహాయ కార్యదర్శి హాజీ మలాంగ్, అరుణోదయ జిల్లా కార్యదర్శి అంజి, పాల్గొని మద్దతు తెలిపారు. దాము, రఫీ గాంధీనగర్ కాలనీవాసులు చేనేత కార్మికులు, నరసింహులు, నాగేందర్, కమలాపూర్ మహేష్ , నందు, అంబదాస్ వెంకట్రావు, ప్రవీణ్ శంకర్, నాగేందర్, మహాదేవ్, నర్సిరెడ్డి, బాలాజీ, రామకృష్ణ, నరేష్, రమేష్, అమర్, అనిల్, వరప్రసాద్ శ్రీకాంత్, అనంతమ్మ, లక్ష్మి, సచిన్, నవీన్, నిఖిల్, నరేష్, అభి, జై, రాకేష్, శ్రీధర్, గణేష్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు ప్రజలకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలి






**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 4 ఆగస్టు (ప్రజా జ్యోతి)** నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని గడ్డమీద అప్పక్పల్లి కి తరలించడంతో ప్రజలకు పేషంట్లకు అక్కడ ఇబ్బంది పడుతున్నారని అక్కడ పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని. రోగులకు అందుబాటులో అంబులెన్స్ సౌకర్యాలు బస్సు సౌకర్యాలు కల్పించాలని. ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ ఆదిత్య గారితో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ ప్రధాన కార్యదర్శి సిద్దు. జిల్లా అధ్యక్షులు సాయికుమార్ . కోశాధికారి మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ లు ఉన్నారు.సోమవారం ఒక కేసు కు సంబంధించి డిప్యూటీ సూపరిడెంట్ డాక్టర్ ఆదిత్య తో వారు మాట్లాడుతూ పూర్తి వివరాలు తెలుసుకొని. ఆస్పత్రి లో ప్రజలకు రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో రవాణా సౌకర్యం కల్పించాలి అని. అలాగే పేషంట్లకు అంబులెన్స్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని అన్నారు.తాగునీటి సౌకర్యం. అలాగే వచ్చేది వర్షాకాలం కాబట్టి ముందు జాగ్రత్తగా ప్రజలకు ఇబ్బంది పడకుండా . షెడ్లు ఏర్పాటు చేయాలి అని అన్నారు. అలాగే ఓపి ఒకటే ఉండడంతో ఉదయం నుంచి ప్రజలు క్యూలో నిలబడి ఎక్కువమంది ఇబ్బంది పడుతున్నారని. మరో ఓపి క్యాబిన్ ఓపెన్ చేయాలని. సూచించారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

? **అడ్డాకుల. ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన వడ్ల సాంబయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూర్ రమేష్ సాంబయ్య మృతికి సంతాపం తెలుపుతూ స్థానిక పెద్దల ద్వార బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కాటవరం శంకర్, నెరడికొమ్మ మల్లేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 04 (ప్రజా జ్యోతి):** లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ప్రోగ్రాం చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు సహకారంతో సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనం నందు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైనట్లు అధ్యక్షుడు సత్య ఆంజనేయులు తెలిపారు. కంటి వైద్య శిబిరంలో భాగంగా దాదాపు 100 మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించి సుమారు 30 మందిని కంటి శస్త్ర చికిత్సల కోసం పాలమూరు తరలించామని అన్నారు. లైన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అంజన్ ప్రసాద్,కోశాధికారి ఆడెం సత్యనారాయణ, .బి.అంబాదాస్ రావు,డాక్టర్ మణికంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి



**: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**– ప్రజావాణికి 96 ఫిర్యాదులు**

**మహబూబ్ నగర్ ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 96 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.సి. ఈ ఓ వెంకట రెడ్డి, అర్ డి. ఓ నవీన్,గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

-పోషక ఆహారాలపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించిన డిఎంహెచ్ఓ డాక్టర్ కె.జయచంద్ర మోహన్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 04 (ప్రజా జ్యోతి):** సోమవారం నారాయణపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.జయచంద్ర మోహన్ నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని వార్డులలో తిరిగి పరిశీలించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి సమస్యలను డాక్టర్ ఆర్ సంతోషి ను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచేలా ఎప్పటికప్పుడు ఈడీడీలను ట్రాక్ చేయాలని గర్భవతులకు నాణ్యమైన వైద్యం చెకప్ తో పాటు తప్పనిసరిగా ఆరోగ్య విద్యను అందించాలని ఆయన వైద్యులకు వివరించడం జరిగింది. గర్భిణీ స్త్రీలు తెలుసుకోవాల్సిన పోషకాహార విలువల గురించి గర్భిణీ స్త్రీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పోషకాహారులపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం వచ్చినటువంటి ప్రతి ఒక్కరిని కూడా తమ యొక్క ఇంటి బంధువులుగా భావించి ట్రీట్మెంట్ చేయాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా గర్భిణీ స్త్రీల పట్ల రోగుల పట్ల



నిర్లక్ష్యం వహించాలని ఆయన సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో వైద్య అధికారులతో పాటు సిబ్బందితో కలిసి డిఎంఎస్ జయచంద్ర మోహన్ మొక్కలు నాటడం జరిగింది. ఇట్టి తనిఖీలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.జయచంద్ర మోహన్ తో పాటు వైద్యాధికారి డాక్టర్ ఆర్ సంతోషి ,ఎమ్.ఎల్ హెచ్ పి.డాక్టర్ భవాని,ఎన్సీడీ జిల్లా కోఆర్డినేటర్ విజయ్ కుమార్,ఆరోగ్య పర్యవేక్షకులు నరసింహులు,ల్యాబ్ టెక్నీషియన్ నరేష్,ఆరోగ్య కార్యకర్తలు గోవిందమ్మ,కవిత నర్సింగ్ ఆఫీసర్లు రాజశ్రీ, నాగజ్యోతి మరియు ఆశలు పాల్గొన్నారు.

# హన్వాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 4:** మహబూబ్ నగర్ జిల్లాలో పోలీస్ సేవల ప్రమాణాలను పరిశీలిస్తూ జిల్లా ఎస్పీ డి.జానకి సోమవారం నాడు హన్వాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఫిర్యాదు రిజిస్టర్లు కేసుల దర్యాప్తు పురోగతి స్టేషన్ రికార్డుల నిర్వహణ సీసీ కెమెరాల పనితీరు ఆయుధాల భద్రత మేనువల్ డిజిటల్ రికార్డుల పరిశుభ్రత ఇతర స్టేషనరీ అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారి బాధ్యతల నిర్వహణ డ్యూటీ నిబద్ధత పౌరులతో శుభ్రతా సంభాషణ మహిళా భద్రత రాత్రి గస్తీ విధులు మానవత్వ పరమైన వైఖరిపై సూచనలు మార్గనిర్దేశనలు చేశారు. ప్రజలపై విశ్వాసం పోలీస్ వ్యవస్థపై నిలవాలంటే ప్రతీ కానిస్టేబుల్ ఎస్ఐ స్థాయి నుండి పై



అధికారుల వరకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజల సమస్యలపై స్పందన త్వరగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకటేష్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

:జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు04:**ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఫిర్యాదుదారులు రాగా అందులో 09 ల్యాండ్ ఇష్యూస్,02 ఫ్యామిలీ గొడవలకు సంబంధించినవి,02 డబ్బులకు సంబంధించినవి,01 ఫైనాన్స్ కు సంబంధించినవి రాగా అర్జీ దారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి తెలిపారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.ప్రజలకు పోలీస్ శాఖను మరింత చెరువ



చేయడమే లక్ష్యంగా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ఫిర్యాదులను ఆన్లైన్లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పి తెలిపారు.ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## నారాయణపేట జిల్లా ప్రజావాణికి 69ఫిర్యాదులు

:అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్.శ్రీను



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆగస్టు04:ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్. శ్రీను అధికారులను ఆదేశించారు .సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 69 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి .జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్. శ్రీను ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,ఎ. ఓ. జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ డాక్టర్ నరేష్ కుమార్.



**పెబ్బేరు ప్రజా జ్యోతి ఆగస్టు 04:**వనపర్తి జిల్లాలో వారి ఆధ్వర్యంలో జరిగినటువంటి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమంలో పెబ్బేరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ డాక్టర్ తూర్పుంటి నరేష్ కుమార్ గారికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు టీచర్ ఎమ్మెల్సీ శ్రీ ఏవీయన్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది ప్రిన్సిపల్ గారిని ఈరోజు మోడల్ స్కూల్లో ఉపాధ్యాయ బృందం వారిని సన్మానించడం జరిగింది

# కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం






**విద్య వైద్యం ఉపాధి లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు**

**పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట**

**అత్యాధునిక టెక్నాలజీతో గ్రామ గ్రామానికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తాం**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**కల్వకుర్తి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** విద్య వైద్యం ఉపాధి రంగాలలో ప్రతి కుటుంబానికి అండగా ఉండాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని. ఐక్యత ఫౌండేషన్ ద్వారా పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.సోమవారం వెల్దండ మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రాఘవేందర్ రెడ్డి,వన్ మేడి సంస్థ ఫౌండర్ సంతోష్ కుమార్ పద్మ తో కలిసి మాట్లాడారు.. ఎంతో మంది పేద ప్రజలు ఆరోగ్య పరీక్షలు నిర్వ హించుకోలేక అనారోగ్యానికి గురవుతున్నారని,అలాంటి వారికోసం ప్రతి గ్రామానికి వెళ్లి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు,మొబైల్ క్లినిక్ ద్వారా కల్వకుర్తి నియోజక వర్గంలో ప్రస్తుతం 100 శిబిరాలలో ఆరోగ్య పరీ క్షలు నిర్వహిస్తామని,లివర్,కొలెస్ట్రాల్ కాల్షియం కిడ్నీలకు సంబంధించిన క్రియటిన్ వంటి పరీక్ష లు నిర్వహిస్తామని తెలిపారు.అలాగే సీజనల్ వ్యాధు లకు కూడా పరీక్షలు నిర్వ హిస్తామని, పరీక్షల తర్వాత ఉచితంగా ఆర్గానిక్ పౌడర్ ను అందజేస్తామని తెలిపారు. ఆధునితన టెక్నాలజీతో రూపొందించిన వన్ మేడి హబ్ మొబైల్ యూనిట్ ద్వారా ఒక గంటలో 150 పైగా పరీక్షలు నిర్వహించే సామర్థ్యంతో డిజైన్ చేయించడం జరిగిందన్నారు ముఖ్యంగా ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చాలా ఖర్చులతో కూడుకున్న ప్రక్రియ అని ఖర్చుకి వెనుకడుగు వేస్తే ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మారుమూల గ్రామ ప్రజల దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. మా మొదటి క్యాంప్ ఆమనగల్ మండల పరిధిలోని మేడిగడ్డ తండాలో ఈ నెల 6వ తారీఖునప్రారంభిస్తున్నామని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండే షన్ సభ్యులు, వన్ మేడి సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రెవెన్యూ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి



**- విసి సమీక్షలో ఆదేశించిన రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ డి.ఎస్. లోకేష్ కుమార్**

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** భూభారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్ అదరపు కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల వారీగా రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్లతో రెవెన్యూ సెక్రెటరీ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని సూచించారు. ఆగస్టు 15న ఎల్.బి.స్టేడియంలో గ్రామ పరిపాలన అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తారని, అందుకు అవసరమైన ఖాళీలు, రోస్టర్ తదితర ప్రక్రియ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కిమ్య నాయక్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో రెవెన్యూ సదస్సు సందర్భంగా 7648 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించడానికి ఇప్పటి వరకు 8837 నోటీసులు జారి చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 696 దరఖాస్తులను ఆమోదించి అప్డేట్ చేసినట్లు తెలిపారు. నిబంధనలు పాటిస్తూ మిగిలిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచుతామని తెలియజేశారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, పరిపాలన అధికారి భాను ప్రకాష్, డి. సెక్షన్ సూపరిండెంట్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుని గా పులిజాల పరశురాం ఎన్నిక



**కల్వకుర్తి,ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యుని గా పులిజాల పరశురాములు ను ఎన్నుకున్నారు. ఈనెల 1, 2 తేదీల్లో కల్వకుర్తి పట్టణంలో జరిగిన సిపిఐ జిల్లా మూడో మహాసభలో ముగింపు రోజు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహా సమక్షంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వంగూర్ మండలం పోతారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పరశురాములు 1998 నుండి విద్యార్థి యువజన రంగాలలో పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ వచ్చారు. గత ఏడు సంవత్సరాలుగా కల్వకుర్తి నియోజకవర్గం లో సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. నాపై నమ్మకం ఉంచి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యునిగా ఎన్నిక చేసిన రాష్ట్ర నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీయే

**- 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కేంద్రంపై పోరాటం**

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్**



**మహబూబ్ నగర్ ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** బీసీలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీయేని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నట్లు తెలిపారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ల అమలుకోసం కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు తెలిపారు. బీసీల రిజర్వేషన్ల కోసం ఈనెల తన ఢిల్లీలో జరిగే ధర్నాలో సీఎంతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొంటున్నట్ల తెలిపారు. ప్రత్యేక రైళ్ల ద్వారా నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి వెళుతున్నట్లు తెలిపారు. సీనియర్ నాయకుడు. ఎస్పీ.వెంకటేశ్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లకు బిఆర్ఎస్ ప్రభుత్వం 23శాతం చేసినట్లు తెలిపారు. బీసీల రిజర్వేషన్లపై బీజేపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను అణుగదొక్కడానికి బీజేపీ నాయకులు ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తుందన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు చంద్ కుమార్ గౌడ్, సీజే బెనహర్ బాలస్వామి, పీర్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నేరస్థునికి 10 సంవత్సరాల జైలు శిక్ష:

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

రూ.10,000/- జరిమానా విధింపు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు04:**సోమవారం రోజు మహబూబ్నగర్ జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్ట్ స్పెషల్ ట్రయల్ జడ్జ్ వి.శారదా దేవి గారు నేరస్థుడైన ఉప్పరి నర్సింహులు పై హత్య నేరము నిరూపనైనందున నేరస్తునికి 10 సం.ల జైలు శిక్షతో పాటు,పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువడించడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు.నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేసి కాల్చివేశారన్న సమాచారంతో నారాయణపేట డిఎస్పి నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా అట్టి సమాచారం తెలుసుకున్న అతాడి అన్న ఫిర్యాదుదారుడు దాసరి నారాయణ తండ్రి హనుమంతు, పల్లా బుర్జు, నారాయణపేట కు చెందిన వ్యక్తి చనిపోయిన వ్యక్తి మా తమ్ముడు దాసరి మారుతి తండ్రి హనుమంతు,39 సం.లు, హైదరాబాదులో కూలి పనులు చేస్తూ తాగుడుకు అలవాటై అప్పుడప్పుడు నారాయణపేటకు వస్తుండేవాడు 05.04.2024 నాడు ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో సగం కాలిన గాయాలతో చనిపోయాడని అట్టి మరణానికి కరమైన వ్యక్తిపై చర్య తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా మొదటి ఎస్సై వెంకటేశ్వర్లు ఎఫ్ ఐ అర్ నమోదు చేయగా, రెండోవ ఐ.ఓ.సీఐ శివ శంకర్,ఎస్సీ ఎస్టీ ఇన్వెస్టిగేషన్ అధికారి డీఎస్పీ లింగయ్య ఇన్వెస్టిగేషన్ లో నిందితుడు ఉప్పరి నరసింహులు అలియాస్ నజీర్ తండ్రి లేట్ ఉప్పరి నరసింహులు, అలియాస్ సాదిక్ 30 సం.లు అనే వ్యక్తి, మృతుడి ల మధ్య, మద్యం తాగే సమయంలో గొడవ పడగా అది మనసులో పెట్టుకొని మాటు వేసి ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో బండరాయితో మోది హత్య చేసి చుట్టుపక్కల ఉన్న కాగితాలతో కాల్చాడని కోర్టులో చార్జిషీట్ నమోదు చేయగా కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎచ్ సిసురేందర్ గౌడ్, ఎచ్ జివిజయ్ కుమార్,సీడీఓ సురేష్ కుమార్ లు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎల్ హెచ్ రాజేశ్వరరావు కోర్టులో వాదనలు వినిపించగా నేరస్థునిపై నేరం నిరూపనైనందున గౌరవ ఎస్సి, ఎస్టి స్పెషల్ ట్రయల్ ప్రధాన న్యాయమూర్తి నిదితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష, 10 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది అని ఎస్పీ గారు తెలిపారు.ఈ కేసులో ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులు డి.ఎస్.పి నల్లపు లింగయ్య,సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్ ఎచ్ రాజేశ్వరరావు, కోర్టు లైజనింగ్ అధికారి సురేందర్ గౌడ్,సీడీఓ లు సురేష్ కుమార్, విజయ్ కుమార్ లను ఎస్పీ అభినందించి, త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

# వన మహోత్సవం కార్యక్రమం లక్ష్యాలు సాధించాలి




**మహబూబ్ నగర్ ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వన మహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటే లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ వన మహోత్సవం వివిధ అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా లక్ష్యం 58 లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించగా ఇప్పటి వరకు 63 శాతం మొక్కలు నాటి రాష్ట్రంలో 12 వ స్థానంలో ఉందని తెలిపారు.వివిధ శాఖల వారీగా మొక్కల లక్ష్యం, సాధించిన ప్రగతి కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా మహబూబ్ నగర్, జడ్చర్ల, భూత్పూర్ మున్సిపాలిటీలలో మొక్కలు నాటే లక్ష్యం లో ఆశించిన ప్రగతి లేదని తెలిపారు. మున్సిపాలిటీలలో మొక్కలు నాటే లక్ష్యం వేగంగా పూర్తి చేయాలని, కావలసిన మొక్కలు ఇండెంట్ ఇస్తే డి.అర్.డి.ఓ నుండి సరఫరా చేస్తారని తెలిపారు. పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలు నాటాలని, ఎం.పి.డి.ఓ లు, మండల ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు. 40 వేల ఈత మొక్కలు ఉన్నాయని, ఎక్సైజ్ శాఖ ఈత మొక్కలు నాటించాలని అన్నారు. వెదురు,శ్రీ గంధం,నేరేడు, మామిడి మొక్కలు అటవీ శాఖ నర్సరీల్లో అందుబాటులో ఉన్నట్లు, వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖలు రైతుల నుండి ఇండెంట్ ఇస్తే సరఫరా చేయనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం నాటిన మొక్కలు చనిపోయిన చోట కొత్త మొక్కలు నాటాలని, మొక్కలు నాటడం తో పాటు వాటిని వృక్షాలుగా పెరిగేలా బతికించాలని అన్నారు. నాటిన మొక్కలు టిజీఎఫ్ఎంఐఎస్ వెబ్ సైట్ లో అప్లోడ్ చేసి అప్డేట్ చేయాలని ఆయా శాఖలను కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి ఎఫ్.ఓ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండలం లో జోరుగా ముమ్మరంగా పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వం..

ఉపాధ్యాయుల సంక్షేమానికి అలుపెరుగని కృషి..

పి ఆర్ టి యు టి ఎస్ నేతలు..




**దేవరకద్ర ఆగస్టు 4 ప్రజా జ్యోతి** ఉపాధ్యాయుల సంక్షేమానికి పి ఆర్ టి యు టి ఎస్ అలుపెరుగని కృషి చేస్తుందని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు బుచ్చా రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర మండల శాఖ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్ లు అన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర మండలంలోని చౌదర్ పల్లి, లక్ష్మీ పల్లి,బస్వాయి పల్లి, జీనుగురాల, డోకూరు, గోపన్ పల్లి,దేవరకద్ర ల లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో సోమవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ నేతలు పాల్గొని ప్రసంగించారు. ఆవిర్భావం నుంచి నేటి వరకు అయిదున్నర దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సమస్యల సాధనకు రాజీ లేని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ పి ఆర్ టి యు టి ఎస్ అనేది అక్షర సత్యం అన్నారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధం లేకుండగా ఉపాధ్యాయుల అభ్యున్నతికి అహర్నిశలు పనిచేస్తున్న సంఘం ఏదైనా ఉందంటే అది ఒక పి ఆర్ టి యు టి ఎస్ మాత్రమేనని అన్నారు. విద్యారంగం అభివృద్ధి,ఉపాధ్యాయుల ఉన్నతియే లక్ష్యంగా పి ఆర్ టి యు పనిచేస్తుందని అన్నారు. పి ఆర్ టి యు లో సభ్యత్వం ఒక వరం లాంటిదన్నారు. సమస్యల సాధనకు శక్తి వంచన లేకుండా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు ఉనికికి ప్రమాదంగా నిలిచిన సి పి ఎస్ రద్దుకు పి ఆర్ టి యు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

ప్రజావాణి ఫిర్యాదులు 43

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల :** ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,ఆర్డీవో లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, డీఆర్డీవో రఘు వరన్,డీపీవో మధన్ మోహన్,వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

??ఎస్.సి బాలుర వసతి గృహం పరిసరాల్లో అపరిశుభ్ర వాతావరణం, మెనూ పాటించకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ ??మూసాపేట మండల కేంద్రంలో ఎస్.సి. బాలుర వసతి గృహం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తనిఖీ చేసిన కలెక్టర్ మహబూబ్ నగర్ ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వాటి గ్రౌండింగ్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. సోమవారం మూసా పేట మండల కేంద్రంలోదఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఎస్.సి ప్రభుత్వ బాలుర వసతి గృహం, తహశీల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని మూసా పేట గ్రామం లో ఇ 94 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 36 గ్రౌండింగ్ చేసినట్లు, వివిధ దశలలో నిర్మాణం లో ఉన్నట్లు అధికారులు వివరించారు. ఇందిరమ్మ గృహ లబ్దిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ లబ్దిదారుడు శ్రీనివాస్ తో మాట్లాడుతూ ఎన్ని చదరపు అడుగులలో నిర్మించారు అని అడుగగా "554 చదరపు అడుగులలో నిర్మించినట్లు లబ్దిదారుడు తెలిపారు. ఇల్లు కట్టడానికి దశలవారీగా డబ్బులు వచ్చాయా ఇప్పటివరకు 3 దశల లో వచ్చాయి అని తెలిపారు". ఇల్లు మొత్తం పూర్తి కావడానికి ఎంత ఖర్చు అవుతుంది "10 లక్షలు అవుతుందని తెలిపారు".ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇంటి నిర్మాణం దశల ఆధారంగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది అని తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలు, ఇల్లు నిర్మాణం మేస్త్రీ ఎవరి చేస్తున్నారు? "నేనే కట్టుకుంటున్నా మేడం అందుకే ఇంత తక్కువ ఖర్చు అవుతుంది" ఇప్పటివరకు ఎన్ని ట్రాక్టర్లు ఇసుక వినియోగించారు? " ఇప్పటివరకు 8 ట్రాక్టర్ల ఇసుక వినియోగం అయినట్లు, ఇంకా ఇసుక అవసరం ఉంది. వర్షం వలన వాగు నిండిది ఇసుక తీయడానికి వీలు లేదు. ఇంటి నిర్మాణంలో నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని, ఇందిరమ్మ కమిటీలు మేస్త్రీలతో మాట్లాడి తక్కువ ఖర్చుతో నిర్మాణం చేసుకునేలా చూడాలని కోరారు. గ్రామంలో ఎస్.సి. బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు వసతి గృహం లో పరిశుభ్రత లేకపోవడం, మెనూ ప్రకారం ఆహార అందించకపోవడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యమైన ఆహారం మెనూ ప్రకారం విద్యార్థుల కు అందించకపోతే



కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. వసతి గృహం డ్రైనేజీ, చుట్టుపక్కల పరిసరాలు, గదులు, పరిశుభ్రంగా లేక పోవడం, వార్డెన్ లేకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ అక్కడి వసతులు, సౌకర్యాలు, భోజనం విద్యార్థుల సంఖ్య గురించి అడిగారు. 14 గదులు ఉన్నాయి 60 మంది విద్యార్థులు ఉన్నారు. మొత్తం విద్యార్థులను లెక్కించగా 49 మంది ఉన్నారు. మిగతా వారు ఎందుకు రాలేదు అని ఆరా తీశారు. 10 వ తరగతి విద్యార్థులు ఎంత మంది ఉన్నారు? భవిష్యత్ లక్ష్యం ఏమిటి? మెడికల్ క్యాంపు నిర్వహించారా? ఎప్పుడు జరిగింది? అని ప్రశ్నించారు. "శనివారం జరిగింది మేడం" అని విద్యార్థులు తెలిపారు వసతి గృహం గదులు , పరిసరాలు పరిశు భ్రంగా ఉంచాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం నాణ్యత తో అందించాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్? భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి తహశీల్దార్ ను ఆదేశించారు. మూసాపేట్ తహశీల్దార్ కార్యాలయంను తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆశించిన రీతిలో దరఖాస్తుల పరిష్కారం జరగటం లేదని, భూభారతి దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యత నిచ్చి వేగవంతంగా పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ రాజు, మండల పంచాయతీ అధికారి అనురాధ తదితరులు వున్నారు.

# వ్యాధుల పట్ల అవగాహన కల్గి ఉండాలి



›హెల్త్ క్యాంప్ లో విద్యార్థినిలకు ఆరోగ్య పరీక్షలు

›వైద్య పరీక్షల్లో పాల్గొన్నది 150 మంది విద్యార్థినిలు

›డాక్టర్ సి.హెచ్. వాణి

నాగర్ కర్నూల్ :( టౌన్ ) ఆగష్టు 04(ప్రజా జ్యోతి సీజన్ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకుంటూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సి.హెచ్ వాణి అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్సి బాలికల వసతి గృహంలో ఉన్న 150 మంది విద్యార్థినిలకు సోషల్ వెల్ఫేర్ అధికారి జి.రాధ సారధ్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్.వాణి, సృజన,సాయిశ్రీ లు విద్యార్థినిలకు పలు ఆరోగ్య సూచనలు చేసారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి సూచన మేరకు హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్న ఆరోగ్యసమస్య వచ్చినా నిర్లక్ష్యం చేయకూడదని వెంటనే మీ వార్డెన్ కు గాని అమ్మ నాన్నలకు తెలపాలని సూచించారు. వర్షాకాలం సీజన్లో చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వస్తాయని వాటికి భయపడాల్సిన అవసరం లేదని ధైర్యాన్ని ఇచ్చారు.డాక్టర్ సూచించిన మందులు వాడుతూ ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ పౌష్టిక ఆహారం తీసుకుంటే నయమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కవిత,ఆశ కార్యకర్త ఖమరున్నిసా,మనీషా,మహేశ్వరి,నీరజమ్మలు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య



నాగర్ కర్నూల్ : ఆగష్టు 04 ప్రజా జ్యోతి అప్పుల బాధతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు బీసీ కాలనీలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోటలగడ్డకి చెందిన కృష? (25) నీళ్ల ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోవడంతో తన తమ్ముడితో కలిసి నాగర్ కర్నూల్ పట్టణంలో నివాసం ఉంటున్నాడు.అప్పుల బాధలు ఎక్కువ కావడంతో తమ్ముడు ఇంట్లో లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నర్వ జడ్పీహెచ్ఎస్ ఆవరణలో సరస్వతీ మాత విగ్రహం ఏర్పాటు



నర్వ జూలై 4 (ప్రజా జ్యోతి ) నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల 1990 91 పూర్వ విద్యార్థుల సమ్మేళనం వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన సరస్వతీ మాత విగ్రహాన్ని ఎంఈఓ ఎంపీడీవో తాసిల్దారు ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదార స్వభావంగాల పూర్వ విద్యార్థుల పాఠశాలలో సరస్వతీమాత విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అందరికీ అభినందనీయమన్నారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల సహకారంతో బడికి సీసీ కెమెరాలు

ప్రారంభించిన అధికారులు



నర్వజూలై 4 ( ప్రజా జ్యోతి ) తమకు అక్షర జ్ఞానము నేర్పి భవిష్యత్తు బాగుకు పాటలు వేసిన తమ బడికి ఏదో ఉడుత భక్తి సహాయం చేయాలని ఉద్దేశంతో నర్వ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు 1998 99 బ్యాచ్ విద్యార్థులు సహాయంగా నాలుగు సీసీ కెమెరాలు విరాళంగా అందజేసి సోమవారం ప్రారంభ కార్యక్రమాన్ని జరుపుకున్నారు, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మార్వో మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ రామ్ రెడ్డి గారు హాజరయ్యారు ఇట్టి సీసీ కెమెరాలను ఎస్ఎస్సి 1998.99 బ్యాచ్ డొనేషన్ చేయబడినది ఆ బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులకు అభినందించి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో హెచ్ఎం మధుసూదన్ సార్ మరియు పూర్వ విద్యార్థులు వీరేందర్ కుమార్ రఫీ మహేష్ వై రాఘవేందర్ రెడ్డి సతీష్ గౌడ్ బాలరాజు మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

# డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు

-నవజాత శిశువుకు తల్లిపాలు అమృతం లాంటివి
-ప్రతి బాలింత శిశువుకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి
-లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీం సుల్తానా




**నాగర్ కర్నూల్ : ఆగష్టు 04 ప్రజా జ్యోతి** తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి న్యాయమూర్తి నసీం సుల్తానా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన శిశువుకు అమృతం లాంటిదని ప్రతి బాలింత తప్పనిసరిగా బాలింత సమయంలో శిశువులకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి మాట్లాడుతూ మాత ృత్వం మహిళలకు ఒక వరమని మాత ృత్వం ఆస్వాదించుటలో శిశువుకు తల్లికి గల సంబంధం ఎంతో గొప్పదని,పుట్టిన గంటలోపు తప్పనిసరిగా జన్మించిన శిశు వుకు తల్లిపాలు పట్టించాలని ఆ సమయంలో పాలు గోధుమ రంగులో ఉంటాయని ఆ పాలను మురుపాలంటారని, ముర్రుపాలు ప్రతి శిశువుకు ఇవ్వడంతో రోగనిరోధశక్తి,జ్ఞాపకశక్తి ఆరోగ్య స్థితి మెరుగు పడటానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. తల్లిపాలు బిడ్డకు అమ ృతం లాంటివని బిడ్డను రోగాలబారి నుంచి రక్షించే దివ్యమైన ఔషధంఅని అన్నారు.బిడ్డ పుట్టిన వెంటనే తల్లి నుంచి వచ్చే ముర్రుపాలు పట్టడంతో శిశువుల్లో రోగనిరోధక శక్తి పెర గడమే కాకుండా సంపూర? ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలిపారు.పోత పాలకంటే తల్లిపాలు తాగే పిల్లలు బలంగా మంచి ఐ.క్యూ, తెలివితేటలతో ఉంటారనీ వీటితో శిశు మరణాలు నివారించొచ్చనీ,ఎక్కువ మంది పిల్లల్లో ఇనెక్షన్ రావడం,పుట్ట గానే కామెర్లు,శ్వాసకోశవ్యాధులతో మరణాలు సంభవించడాన్ని నిరోధించవచ్చునని అన్నారు.అలాంటి మరణాలను నివా రించేందుకు పుట్టిన అరగంటలోపు తల్లిపాలు తాగించడం ద్వారా నెలలోపు శిశువుల్లో సంభవించే మరణాలను పూర్తి స్థాయిలో తగ్గించవచ్చన్నారు. స్త్రీ వైద్య నిపుణుల ప్రొఫెసర్ డాక్టర్. నీలిమ మాట్లాడుతూ బిడ్డకు పాలు ఇవ్వడం తల్లికీ ప్రయోజనమని బిడ్డకు పాలిచ్చే తల్లులకు అండాశయ క్యాన్సర్,బ్రెస్ట్ క్యాన్సర్ వంటివి వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని రక్తహీనత,ఎముకల బలహీనత వంటి జబ్బులు దరిచేరవని,బిడ్డకు పాలు ఇవ్వడంతో ప్రసవం అనంతరం రక్తస్రావాన్ని అదుపు చేస్తాయని, తల్లిపాల నుంచి శిశువుకు అన్ని పోషకాలు సమపాళ్లలో అందుతాయని వ్యాధి నిరోధకశక్తిని కూడా పెంపొందిస్తాయనీ,తల్లిపాలు తాగిన శిశువుల్లో యాంటీబాడీస్ వ ృద్ధి చెందడమే కాకుండా ఇనెక్షన్లు నిమోనియా, డయే రియా వ్యాధులు సోకకుండా పూర్తిగా నివారించవచ్చని శిశు వుకు ఆరోగ్య సమస్యలు రావడానికి ప్రధాన శత్రువు చలి అందువల్ల తల్లి తన బిడ్డను ఒడిలో ఉంచుకొని పాలివ్వడంతో సరిపడా వేడి అందుతుందనీ, పాలుతాగించడంతో వ్యాధ రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా సంపూర? ఆరోగ్యాన్ని అందించవచ్చుని అన్నారు.అనంతరం బాలింతలకు నవజాత శిశువులకు ఉపయోగపడే 50 కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి శంకర్ నాయక్, స్త్రీ వైద్యనిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ, డాక్టర్ కోటేశ్వర్, డాక్టర్ కవిత, డాక్టర్ సౌమ్య,ప్రసూతి వైద్యులు,నర్సింగ్ ఆఫీసర్లు కోర్టు సిబ్బంది కేశవరెడ్డి,డెస్క్ ఇంచార్జ్ టి.యాదగిరి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నిజాయితీ నిబద్దతతో పనిచేయడం అలవర్చుకోవాలి

– టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి జి.మధు గౌడ్




**వనపర్తి టౌన్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** జర్నలిస్టులు నిజాయితీ నిబద్దతతో పనిచేయడం అలవర్చుకోవాలని రాష్ట్ర కార్యదర్శి జి.మధు గౌడ్ అన్నారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ వనపర్తి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా టి ఏ ఈ ఎం జె అధ్యక్షులు చీర్ల ఆంజనేయులు అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శితో పాటు రాష్ట్ర హౌసింగ్ సొసైటీ సభ్యులు శ్రీనివాసరావు, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి, జిల్లా అధ్యక్షులు డి. మాధవరావు, జిల్లా కార్యదర్శి బి.రాజు, పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ రాజ్ లు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టులు నిజాయితీ నిబద్దతతో పనిచేయడం అలవర్చుకోవాలని అన్నారు. జర్నలిస్టుగా ఉన్న సమస్యలను పరిష్కరించడంలో యూనియన్ అగ్రభాగాన నిలుస్తుందని తెలిపారు. ఇప్పటికే సాధించిన పలు అంశాల గురించి ఆయన వివరిస్తూ విద్య విషయంలో ఆరోగ్యం విషయంలో యూనియన్ పరంగా సహకరిస్తున్న విషయాన్ని ఈ సందరర్భంగా ఆయన గుర్తు చేశారు. త్వరలో వనపర్తి జిల్లాలో కూడా జర్నలిస్టులకు పునఃశ్చరణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టులను గౌరవించడం యూనియన్ సాంప్రదాయమని అందరూ పాటించాలని ఆయన సూచించారు. వనపర్తి జిల్లాలో 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులందరికీ యూనియన్ జిల్లా శాఖ తరఫున ఘనంగా సత్కరించాలని కూడా నిర?యించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముందుగా ఇటీవల మరణించిన జర్నలిస్ట్ తోకల సురేష్ మ ృతికి సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీవీ బాలవర్ధన్, సాక్షి టీవీ సురేష్, ప్రైమ్ 9 న్యూస్ సంద రాములు, టీ న్యూస్ మహేష్, ఏఎన్ఎన్ టీవీ ఈశ్వర్, బిగ్ టీవీ అరుణ్ కుమార్, టీవీ6 రవి, దిశ టీవీ అలీం, జర్నలిస్టు టుడే ఫారూఖ్ పటేల్, వి6 నరేందర్, 6టీవీ ముక్తార్, 10 టీవీ మురళి, ఐ న్యూస్ మన్యం, 95 టీవీ విషు?, ఇండియా టీవీ మన్యం, నేటి లీడర్ ప్రకాష్, భారత్ టుడే రమేష్, డివై న్యూస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలి



**నాగర్ కర్నూల్ : ఆగష్టు 04 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తూ ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నప్పటికీ జిల్లాలో ఆశించిన రీతిలో చేపల ఉత్పత్తి,ఉత్పాదకత ఆశించిన స్థాయి లో చేరుకోవడం లేదని,నీటి వనరులలో వదిలి పెట్టిన చేప పిల్లల ఆహార మరియు ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో చేపల సంరక్షణ సమస్యగా మారిందని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొంకలి లోకేష్ అన్నారు.జిల్లాలో చేపల ఉత్పత్తి ఉత్పాదకతలను పెంచేందుకు చేపల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖలో చేపల ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ఉద్యోగ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ ను బిజెపిలో విలీనం చేస్తారనీ తప్పుడు ప్రచారం

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి డాక్టర్ సి, లక్ష్మారెడ్డి



**జడ్చర్ల ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేస్తారనీ జరుగుతున్న తప్పుడు ప్రచారమనీ దాంట్లో వాస్తవం లేదని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నమ్మవలసిన పనిలేదని మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. గతంలో కూడా చాలామంది చాలా రకాలుగా వ్యాఖ్యలు చేశారని అవన్నీ నిరాధారమైన ఆరోపణలేనని కొట్టిపడేశారు టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని దశాబ్ద కాలం ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న పార్టీ అని ఉద్యమ సమయంలోనే ఆంధ్ర నాయకత్వంలో నడిచే పార్టీలు నాయకులు అనేక విధాలుగా భయభ్రాంతులకు గురి చేస్తే బిఆర్ఎఫ్ ను అణచివేసేందుకు ప్రయత్నించిన సమయంలోనే బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వంలో ధైర్యంగా పోరాడిందని ఇప్పుడు కొందరు చేస్తున్న తాటాకు చప్పట్లకు బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ తల వంచదని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటి ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారికి వారి ఆరోపణలు సరైనవి కావని నిరూపిస్తుందని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.

# నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్





**గద్వాల ఆగస్టు04(ప్రజా జ్యోతి ప్రతినిధి):**సోమవారం గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలోని గంజిపేట వార్డు నం:14లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనుల్లో నాణ్యతపై ఏమాత్రం రాజీ పడకుండా,ప్రతి దశలో పనులు వేగంగా మరియు ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి ఇంటిని అనుమతించిన 600 చదరపు అడుగుల లోపే,ఎలా నిర్మించుకోవాలో లబ్ధిదారులకు స్పష్టంగా వివరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుక,మట్టిని లబ్ధిదారులకు అందజేయాలని,నిర్మాణపు పనులు త్వరగా పూర్తయ్యేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు.అధికారులు పూర్తయిన పనుల ఫోటోలను వెంటనే క్యాప్చర్ చేయాలని,లబ్ధిదారులకు వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు.లబ్ధిదారులతో మాట్లాడుతూ,వారు తమ ఇందిరమ్మ ఇండ్లను వేగంగా పూర్తి చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్ హౌసింగ్ పీడీ కాశీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలి: ఏఎస్ఐ సురేందర్ బాబు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 04 (ప్రజా జ్యోతి):** సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని క ృష? మండలం క ృష? రైల్వే స్టేషన్ సమీపంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ సురేందర్ బాబు ఆధ్వర్యంలో ప్రజలకు,ప్రయాణికులకు, యువతకు సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు, నూతన పోలీస్ చట్టాలు, బాల్యవివాహాలు, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇలా పలు సామాజిక అంశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్, మొబైల్ యాప్‌లు, సోషల్ మీడియా వేదికగా మోసాలు జరిగే ప్రమాదం అధికంగా ఉంది. సాధారణంగా జరిగే సైబర్ నేరాలు: ఫోన్ కాల్స్ ద్వారా బ్యాంక్ ఓటిపి, పాస్వర్డ్ అడిగి డబ్బు మోసాలు, ఫేక్ లింక్స్ క్లిక్ చేయించి పర్సనల్ డేటా దొంగతనం, సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు ద్వారా మోసం, లావాదేవీలకు సంబంధించి ఫిషింగ్, స్మిషింగ్, విషింగ్ మోసాలు అపరిచిత యాప్‌లు ద్వారా మొబైల్ హ్యాకింగ్ అవుతున్నాయని అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు. సైబర్ నేరాలపై క ృష? పోలీసుల సూచనలు: బ్యాంక్ డిటైల్స్, ఓటిపిలు ఎవరితోనూ పంచుకోకండి.అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దు. ఫోన్‌కు వచ్చిన అపరిచిత లింకులు, మెసేజ్‌లను వెంటనే డిలీట్ చేయండి. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోకండి. ఫేక్ కాల్స్, మోసపూరిత లింకులపై తక్షణమే 1930 లేదా %షషష.ఛఎఎవతీఛతీఱఎవ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి. డౌన్‌లోడ్ చేసే యాప్‌లు ప్లే స్టోర్ లేదా అపిల్ స్టోర్ నుంచే డౌన్‌లోడ్ చేయండి. పబ్లిక్ వై ఫైనెట్‌వర్క్‌లలో లావాదేవీలు చేయకండి. ప్రజలందరూ పై సూచనలు పాటించి సైబర్ మోసాల నుంచి తమను తాము రక్షించుకోవాలి. ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాదయ్య, సురేష్, శ్రీను పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐ.టి.ఐ ఎ.టి.సి ప్రవేట్ ఐ.టి.ఐల్లో ప్రత్యక్ష ప్రవేశాలు

**మహబూబ్ నగర్ ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రభుత్వ ఐటీఐ/ఎటీసీ మరియు ప్రవేట్ ఐటీఐలలో వాకిన్ ఇన్ ప్రవేశాలు 06-08-2025 నుండి 28-08-2025 వరకు నిర్వహించబడుతున్నాయని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ బీ. శాంతయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థులు నేరుగా హాజరుకావచ్చు. రిపోర్టింగ్ సమయం: ఉదయం 9.00 నుండి 11.00 గంటలలో హాజరు కావాలని ఎంపిక ప్రక్రియ సమయం: మధ్యాహ్నం 1:00 గంటల నుండి, పోర్టింగ్ తరువాత చేసిన అభ్యర్థులు మరుసటి రోజు ఎంపిక ప్రక్రియ కోసం పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు. ఇప్పటికే 1వ దశ మరియు 2వ దశలో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని, ఇదివరకు ఆన్లైన్ లో ఐటీఐకి దరఖాస్తు చెయ్యని అభ్యర్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసి, అదే రోజు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకొని, వాక్ ఇన్ అడ్మిషన్ లో పాలుగోనే అవకాశం కల్పించ బడింది. అదేవిదంగా ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ఐటీఐకి నేరుగా హాజరై తగిన డాక్యుమెంట్లతో పాల్గొనవచ్చు.1వ మరియు 2వ దశ అడ్మిషన్లలో సీట్లు పొంది రిపోర్ట్ చేసిన అభ్యర్థులు ఇతర ఎటిసి, ఐటిఐ ప్రయివేట్ ఐటిఐ లలోకి స్లయిడింగ్ కూడా ఎంపికలను సమర్పించవచ్చు అని తెలిపారు.

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 4 ఆగస్టు (ప్రజా జ్యోతి)**

నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని గడ్డమీద అప్పక్పల్లి కి తరలించడంతో ప్రజలకు పేషంట్లకు అక్కడ ఇబ్బంది పడుతున్నారని అక్కడ పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని. రోగులకు అందుబాటులో అంబులెన్స్ సౌకర్యాలు బస్సు సౌకర్యాలు కల్పించాలని. ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ ఆదిత్య గారితో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ ప్రధాన కార్యదర్శి సిద్దు. జిల్లా అధ్యక్షులు సాయికుమార్ . కోశాధికారి మహేష్ .

## చేనేత కార్మికులకు సొసైటీలో సభ్యత్వం ఇవ్వాలి.

ఇండ్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి.

కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

**నారాయణపేట (గాంధీనగర్)** చేనేత కార్మిక సంఘం (టి యు సి ఐ)అనుబంధం డిమాండ్ నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు దగ్గర గాంధీనగర్ చేనేత కార్మికులకు ఇండ్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని సొసైటీలో కార్మికులకు సభ్యత్వం ఇవ్వాలని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా సి డి ఈ ప్రకాష్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల :** జగిత్యాల పట్టణంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కు కలసి వినతి పత్రం అందచేశారు.. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు ఇండ్లు నిర్మించాలని సంకల్పంతో దాదాపు 80 గజాల విస్తీర్ణం లో అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేసి నూకపెల్లి అర్బన్ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించిందని జీవన్ రెడ్డి అన్నారు.ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం విడిపోవడం టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 2,000 ఇందిరమ్మ ఇండ్లను కూల్చివేసి వాటి స్థానంలో 4,520 డబులు బెడ్ రూమ్ లను నిర్మించారని,మిగతా 1611 ఇందిరమ్మ ఇండ్లు వివిధ దశ లలో ఉండగా వాటి నిర్మాణానికి 52 కోట్ల రూపాయలు